మన సమగ్ర ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
ప్రజావాణి ఎప్పటి వార్తలు అప్పుడే...
5 PM
సోమవారం , 19, అక్టోబర్, 2026
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY
https://epaper.prajavaani.net

## అమరావత్తుఎల్‌నినో ఎఫెక్ట్.. నీటి కొరత కారణంగా

# రైతులు వరి సాగు చేయొద్దు

## భూగర్భ జలాలు అడుగంటాయి..

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అక్టోబరు 19 :** సూపర్ ఎల్‌నినో ప్రభావంతో ఎండలు 50 డిగ్రీలు దాటే అవకాశం ఉందని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. గోదావరి నీళ్లకు అడ్డుకట్ట వేసేందుకు తమ ప్రభుత్వం కసరత్తు చేస్తోందని తెలిపారు. దుమ్ముగూడెం ఆనకట్టపై మీటర్ ఎత్తున ఇసుక బస్తాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఈరోజు (సోమవారం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వాపురం మండలం అమ్మగారిపల్లి వద్ద గోదావరి ఆనకట్ట పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. ఒక టీఎంసీ నీళ్లు నిల్వ ఉండేలా ఆనకట్టపై ఇసుక బస్తాలు ఏర్పాటు చేస్తామని చెప్పుకొచ్చారు. ఈ పనులను దసరా రోజు ప్రారంభిస్తామని అన్నారు.గోదావరి నదిలో నీళ్లు లేవని.. నీళ్లను వినియోగంలోకి తీసుకువచ్చేలా ప్రయత్నం చేస్తామని మంత్రి తుమ్మల తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు లేక భూగర్భ జలాలు అడుగంటాయని వెల్లడించారు. ఈ నేపథ్యంలో సాగు చేయక పోయినా ఫర్వాలేదని.. కానీ చేతికందే పంటలు నీళ్లు లేక ఎండిపోయే దుస్థితి వద్దని అన్నదాతలకు సూచించారు. రైతన్నలు తక్కువ నీటి వినియోగం ఉండే పంటలు సాగు చేయాలని తెలిపారు. విద్యుత్ ఉత్పత్తి తగ్గడం నీటి కొరత కారణంగా



రైతులు వరి సాగు చేయొద్దని సూచించారు. తాగునీటి కష్టాలు లేకుండా గోదావరి నీళ్లను నిల్వ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి తాను వివరించానని చెప్పారు. తక్షణమే దుమ్ముగూడెం ఆనకట్టపై ఇసుక బస్తాలు ఏర్పాటు చేసే పనులను వెంటనే చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ పోరు



**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు మునుపెన్నడూ లేనంత రసవత్తరంగా మారాయి. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్‌తో పాటు నల్గొండ-ఖమ్మం-వరంగల్ నియోజకవర్గాల స్థానాలకు ఫారం-18 ద్వారా కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ వేగవంతంగా సాగుతోంది. ఈసారి ఓటర్ల జాబితాను పూర్తిగా కొత్తగా రూపొందిస్తుండటంతో పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించే బాధ్యతను ప్రధాన రాజకీయ పార్టీలన్నీ భుజాన వేసుకున్నాయి. అధికార కాంగ్రెస్ ఇప్పటికే తమ అభ్యర్థుల ప్రకటన, ఓటర్ల నమోదులో ముందంజలో నిలవగా, విపక్ష బీఆర్ఎస్ , బిజెపి మాత్రం తగు వ్యూహంతో తుది అభ్యర్థుల ఎంపికపై అంతర్గత కసరత్తును ముమ్మరం చేశాయి.ప్రధానంగా గులాబీ అధినేత కేసీఆర్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌లు ఈ గ్రాడ్యుయేట్ స్థానాలను దక్కించుకోవడాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల అనంతరం విద్యావంతులు, ఉద్యోగులు, పట్టభద్రుల్లో బీఆర్ఎస్ పట్ల ఉన్న అభిప్రాయాన్ని సానుకూలంగా మార్చుకోవడానికి ఈ ఎన్నికలను ఒక సువర్ణావకాశంగా కేసీఆర్ చూస్తున్నారు. ఇందులో భాగంగానే సాంప్రదాయ ఓటు బ్యాంకుతో పాటు స్థానిక సోషల్ ఇంజనీరింగ్ సూత్రాన్ని పక్కాగా అమలు చేయాలని నిర్ణయించారు. పట్టభద్రుల్లో వ్యక్తిగత ఇమేజ్, దించేందుకు కసరత్తు చేస్తున్నారు.

## కుప్పం ఎన్నికలు..

# చైర్మన్ పదవికి 13

- 32 కౌన్సిలర్ వార్డులకు 282 నామినేషన్లు దాఖలు
- కుప్పం మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముగింపు
- నామినేషన్లలో టీడీపీదే ఆధిక్యం, రెండో స్థానంలో వైసీపీ
- తదుపరి దశ అయిన నామినేషన్ల పరిశీలనపై అందరి దృష్టి



**అమరావతి:**
కుప్పం మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియలో కీలకమైన నామినేషన్ల ఘట్టం ముగిసింది. మున్సిపల్ ఛైర్మన్ స్థానంతో పాటు, వార్డు కౌన్సిలర్ స్థానాలకు వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు పెద్ద సంఖ్యలో నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. దీంతో కుప్పంలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది.మున్సిపల్ ఛైర్మన్ పదవి కోసం మొత్తం 13 నామినేషన్లు దాఖలయ్యాయి. ప్రధాన పార్టీలైన టీడీపీ తరపున రాజ్ కుమార్, వైసీపీ తరపున గణేశ్ తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు సమర్పించారు.ఇక కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని 32 వార్డు కౌన్సిలర్ స్థానాలకు గాను మొత్తం 282 నామినేషన్లు వచ్చాయి. అత్యధికంగా తెలుగుదేశం పార్టీ 146 నామినేషన్లు దాఖలు చేయగా, వైసీపీ 99 నామినేషన్లతో రెండో స్థానంలో నిలిచింది. జనసేన పార్టీ 13, బీజేపీ 2 నామినేషన్లు సమర్పించాయి. మరో 22 మంది స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోకి దిగారు.నామినేషన్ల ప్రక్రియ పూర్తికావడంతో, తదుపరి దశ అయిన నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ ప్రక్రియలు ముగిసిన తర్వాత బరిలో నిలిచే తుది అభ్యర్థుల జాబితాపై స్పష్టత రానుంది.

## పండగల వేళ హైదరాబాద్ పోలీసు శాఖలో మార్పులు..

# భారీగా ఎస్ఐల బదిలీ

**హైదరాబాద్ :**హైదరాబాద్ నగరంలో పండగల సీజన్ సమీపిస్తున్న వేళ పోలీసు శాఖలో భారీగా మార్పులు చోటుచేసుకున్నాయి. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 75 మంది సబ్-ఇన్‌స్పెక్టర్లను (ఎస్ఐ) బదిలీ చేస్తూ నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనా సౌలభ్యం, శాంతిభద్రతల పటిష్ఠతలో భాగంగా ఈ బదిలీలు చేపట్టినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్లు, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, క్రైమ్, కంట్రోల్ రూమ్ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులను ఈ బదిలీల ప్రక్రియలో భాగంగా మార్పు చేశారు. ముఖ్యంగా ఎక్కువ కాలంగా ఒకేచోట పనిచేస్తున్న అధికారులను గుర్తించి వేర్వేరు స్టేషన్లు, విభాగాలకు కేటాయించినట్లు తెలుస్తోంది.బదిలీ అయిన అధికారులు తక్షణమే తమ కొత్త పోస్టింగ్‌లలో బాధ్యతలు స్వీకరించాలని కమిషనర్ స్పష్టంగా ఆదేశించారు. ఈ విషయంలో ఎలాంటి ఆలస్యం లేదా నిర్లక్ష్యం ప్రదర్శించినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. రాబోయే పండగలు, నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, భద్రతా అవసరాలను దృష్టిలో ఉంచుకునే ఈ మార్పులు చేసినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి.




## ఖమ్మం నుంచి హైదరాబాద్‌కు వస్తున్న ఆర్టీసీ బస్సుకు ప్రమాదం..

# 15 మందికి గాయాలు



**రంగారెడ్డి జిల్లా, అక్టోబరు 19 :**
రంగారెడ్డి జిల్లాలోని అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాటసింగారం వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఖమ్మం నుంచి హైదరాబాద్‌కు తెలంగాణ ఆర్టీసీ బస్సు వస్తోంది. రోడ్డుపై ఆగి ఉన్న లారీని ఖమ్మం డిపో ఆర్టీసీ బస్సు ఢీకొట్టిం ది. ఈ బస్సులోని 15 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను వనస్థలిపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు

# యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్‌లు



**హైదరాబాద్:**
మార్చిలో జరిగే రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు జిల్లాలు, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగాఇన్‌చార్జ్‌లనునియమించినట్లు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్‌రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర స్థాయిలో 2 వార్ రూమ్‌లనూ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయ్యే వరకూ ఆయా జిల్లాలు, అసెంబ్లీ నియోజకవర్గాల్లో యువజన కాంగ్రెస్ శ్రేణులను వారు సమన్వయం చేస్తారని, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జిల సూచనల మేరకు బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపారు.

## హైదరాబాద్‌లో

# భారీ అగ్నిప్రమాదం

**హైదరాబాద్, అక్టోబరు 19 :**
తెలంగాణ హైకోర్టు సమీపంలోని మదీనా వద్ద ఉన్న 'బాంబే హోజరీ'లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. (సోమవారం) తెల్లవారుజామున, హైకోర్టుకు ఎదురుగా ఉన్న మదీనా క్రాస్ రోడ్ వద్ద గల 'బాంబే హోజరీ' వస్త్ర దుకాణం, గోదాములో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, చార్మినార్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. బాంబేహౌజరీ హోల్‌సేల్ షాప్, గోదాం నుంచి భారీగా పొగలు వెలువడుతున్నాయి. పొగల ధాటికి స్థానికులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మంటలు ఇతర షాపులకు వ్యాపించకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. హోల్‌సేల్ క్లాత్ మార్కెట్ కావడంతో భారీ ఎత్తున నష్టం వాటిల్లే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.



# పూల పండుగకు పోత్కపల్లి పులకింత.. వెలుగుల జిలుగుల్లో సద్దుల బతుకమ్మ సంబరాలు!

## డీజే హోరు.. కోలాటాల హుషారు.. సంప్రదాయ పాటల సందడి.. విద్యుత్ దీపాల వెలుగుల్లో కనువిందు చేసిన బతుకమ్మలు



**ఓదెల ప్రజా వాణి:**పోత్కపల్లి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ పోత్కపల్లి గ్రామంలో పూల పరిమళాలు వెదజల్లుతూ, ఆటపాటల సందడితో అంగరంగ వైభవంగా సాగింది. సద్దుల బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని గ్రామంలోని ఉన్నత పాఠశాల ప్రాంగణం పూల వనంగా మారింది. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు, విద్యుత్ దీపాల అలంకరణలు, డీజే సంగీతం, కోలాటాల నృత్యాలతో ప్రాంగణమంతా పండుగ శోభను సంతరించుకుంది. మహిళలు, యువతులు సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా పాల్గొనడంతో అక్కడి వాతావరణం ఆనందోత్సాహాలతో నిండిపోయింది.తెలంగాణ ఆడపడుచులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగ ప్రకృతికి, పూలకు, మహిళల ఆత్మీయతకు ప్రతీకగా నిలుస్తుంది. వివిధ రకాల పూలను సేకరించి వాటిని వరుసలుగా అందంగా పేర్చి బతుకమ్మలను సిద్ధం చేయడం ఈ పండుగ ప్రత్యేకత. తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పూలను దేవతా స్వరూపంగా భావించి పూజలు నిర్వహిస్తూ, సంప్రదాయ పాటలు పాడుతూ మహిళలు తమ భక్తిభావాన్ని చాటుకున్నారు.

**విద్యుత్ దీపాల వెలుగుల్లో ప్రత్యేక ఆకర్షణ**

పోత్కపల్లి ఉన్నత పాఠశాల ప్రాంగణాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించడంతో వేడుకలకు మరింత శోభ చేకూరింది. దీపాల కాంతుల మధ్య అందంగా పేర్చిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పూల రంగులు, విద్యుత్ దీపాల వెలుగులు కలగలిసి ప్రాంగణాన్ని పండుగ వేదికగా మార్చాయి. బతుకమ్మల చుట్టూ మహిళలు, యువతులు గుమిగూడి సంప్రదాయబద్ధంగా పాటలు పాడుతూ చప్పట్లతో ఉత్సాహాన్ని నింపారు. ఒకరి తర్వాత ఒకరు బతుకమ్మ పాటలు , లయబద్ధంగా అడుగులు వేస్తూ వేడుకల్లో సందడి చేశారు.

**డీజే హోరు.. కోలాటాల హుషారు!**

సద్దుల బతుకమ్మ వేడుకల్లో డీజే సంగీతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సంగీతానికి అనుగుణంగా యువతులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు. మరోవైపు కోలాటాల ప్రదర్శనలు వేడుకలకు ప్రత్యేక కళను తీసుకొచ్చాయి. సంప్రదాయ కోలాటాల అడుగులు, సమన్వయంతో సాగిన నృత్యాలు, బతుకమ్మ పాటల మధుర స్వరాలు ప్రాంగణమంతా మారుమోగాయి. పండుగను తిలకించేందుకు వచ్చిన వారు ఈ వేడుకలను ఆసక్తిగా వీక్షించారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొనడంతో పాఠశాల ప్రాంగణం ఆనందాల హరివిల్లుగా మారింది.

**తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టిన పూల జాతర**

బతుకమ్మ పండుగ కేవలం పూలను పేర్చి పూజలు నిర్వహించే వేడుక మాత్రమే కాదు. తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించే గొప్ప సాంస్కృతిక వారసత్వం. మహిళల ఐక్యతకు, కుటుంబాల మధ్య ఆత్మీయతకు, ప్రకృతి పట్ల ప్రేమకు ఈ పండుగ ప్రతీకగా నిలుస్తుంది. బతుకమ్మ పాటల్లో ప్రతిబింబించే జీవన విధానం, పల్లె సంస్కృతి, కుటుంబ అనుబంధాలు ప్రత్యేకమైనవి. ఆధునిక సంగీతం, విద్యుత్ దీపాల అలంకరణల మధ్య కూడా సంప్రదాయ బతుకమ్మ పాటలు, కోలాటాలకు ప్రాధాన్యతనిస్తూ వేడుకలు నిర్వహించడం విశేషం.

**పూలతో ప్రకృతి ఆరాధన.. ఆటపాటలతో ఆనందోత్సాహాలు**

సద్దుల బతుకమ్మ సందర్భంగా పోత్కపల్లి ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సాగిన ఈ వేడుకలు గ్రామంలో పండుగ వాతావరణాన్ని మరింత పెంచాయి. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు, సంప్రదాయ పాటలు, కోలాటాలు, డీజే సంగీతం, విద్యుత్ దీపాల వెలుగులు కలిసి వేడుకలకు కొత్త కళను తీసుకొచ్చాయి. మహిళలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ, ఆనందాన్ని పంచుకుంటూ బతుకమ్మ సంబరాల్లో మమేకమయ్యారు.పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే గొప్ప సంప్రదాయాన్ని ప్రతిబింబించిన ఈ వేడుకలు పోత్కపల్లిలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయత, పల్లె సంస్కృతి లోని మాధుర్యం, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెప్పిన సద్దుల బతుకమ్మ సంబరాలతో పోత్కపల్లి గ్రామం పూల పరిమళాలతో, ఆటపాటల సందడితో పులకించిపోయింది. పుడమిపై పూల జాతర సాగినట్లుగా, వెలుగుల మధ్య బతుకమ్మలు కనువిందు చేయగా, గ్రామమంతా పండుగ ఆనందంతో కళకళలాడింది.

# బావిలో పడి యువరైతు మృతి





**కూసుమంచి అక్టోబర్ 19 ప్రజావాణి రిపోర్టర్ :** ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం లింగారాం తండా సమీపంలో విషాద ఘటన చోటుచేసుకుంది. పొలానికి నీళ్లు పెట్టేందుకు వెళ్లిన బానోత్ అజయ్ (22) అనే యువరైతు ప్రమాదవశాత్తు జారిపడి బావిలో పడి మృతి చెందాడు.పొలానికి నీరు పెట్టే క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. చిన్న వయసులోనే యువరైతు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు.ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పరకాల మండలంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ




**పరకాల, ప్రజావాణి పత్రిక:** తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పరకాల మండలంలో మహిళలు ఘనంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. ఆడపడుచులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.మహిళల ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ సంబరాలు పరకాల మండలంలో పండుగ వాతావరణాన్ని నింపాయి.

# పెద్ద శంకరంపేట ప్రియాంక కాలనీలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**నారాయణఖేడ్ నియోజకవర్గం:-** మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలంలోని ప్రియాంక కాలనీలో సంతోషి మాత ఆలయం వద్ద సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మహిళలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మల చుట్టూ చేరి పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. బతుకమ్మ పాటలతో ప్రియాంక కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు కుటుంబాల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం సంతోషి మాతను ప్రార్థించారు.తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐకమత్యానికి ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం పట్ల స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో కాలనీ మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొని పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

# ప్రజాసేవయే ముఖ్యం.



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** ఈరోజు మంతని మండలం సిరిపురం ఉమ్మడి గ్రామపంచాయతీ బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ ఆవునూరు శంకరమ్మ లింగయ్య దసరా సందర్భంగా ఉమ్మడి గ్రామపంచాయతీ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడమే తన ప్రధాన లక్ష్యమని అన్నారు పదవులు హో దాల కంటే ప్రజల సంక్షేమం గ్రామ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడమే నిజమైన ప్రజాసేవ అని అన్నారు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాలు పాలుపంచుకోవడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు అన్నారు గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రజల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు ప్రజల ఆధారాభిమానాలే తమకు గొప్ప బలం అని ప్రజాసేవ తమకు ముఖ్యమని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు జక్కుల సతీస్ కొసన శ్రీనివాస్ పెరుమాండ్ల కిషోర్ కోట శంకర్ మాడిశెట్టి రవి చిగుర్ల కుమార్ పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికల – స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ల నియామకం





HANUMAKONDA DISTRICT CONGRESS COMMITTEE

N.R.R. BHAVAN, HANUMAKONDA - 506 001,

Mobile : +91 897800000
+91 897810333
email : dcchanumakonda@gmail.con

ENAGALA VENKATRAM REDDY
President

Lr.No:239/DCCPRESIDENT - HNK/Dt.16-10-2026

To,
Sri. Bomma Mahesh Kumar Goud garu,
The President, Telangana Pradesh Congress Committee,
Gandhi Bhavan, Hyderabad.

Subject: Submission and Approval of Station Ghanpur Constituency Committee for Voter Enrollment (Form-18) – Warangal-Khammam-Nalgonda Graduate MLC Elections – Reg.

Dear Anna,

In view of the upcoming Warangal-Khammam-Nalgonda Graduate MLC Elections, I, as the President of the Hanamkonda District Congress Committee (DCC), have thoroughly reviewed and officially approved the team structure for Station Ghanpur Constituency for the enrollment of Form-18.

Warangal-Khammam-Nalgonda Graduate MLC Elections
Ghanpur (Stn.) Constituency
Team for Enrollment of Form-18

Constituency Co-Coordinator : Lingala Jagadheesh Chandra Reddy, Dist. Vice President - 9949947478
Constituency Co-Coordinator : Smt. Kuchana Ravi, TPCC Spokes Person - 9959019925

| Sl. No. | Name of the Co-Ordinator | Mandal / Area | Mobile Number | Asst. Co-Ordinators (Graduates) | Mobile Number |
|---|---|---|---|---|---|
| 1 | Billa Yadagiri | Velair Mandal | 9160363554 | 1. Mothe Ravinder<br>2. Pindi Shivaji | 9985216464<br>9666036229 |
| 2 | Pesaru Ramesh | Dharmasagar Mandal | 9908284662 | 1. Pesaru Shiva Krishna<br>2. MD. Hafeez | 8179879445<br>8099593011 |
| 3 | J. Shirish Reddy | Ghanpur Stn. Mandal | 9989899098 | 1. Baskula Kiran<br>2. Balija Raju | 9912003859<br>9912153384 |
| 4 | Ambati Kishanraj | Ghanpur Municipality | 9866177109 | 1. Singapuram Rajaiah<br>2. Mamindla Srinivas<br>3. Gattu Prashanth | 9949410726<br>9346712784<br>8074208422 |
| 5 | Banoth Rajesh Naik | Zaffergadh Mandal | 9736166666 | 1. Thatikayala Ashok<br>2. Erukala Rajireddy | 9959729300<br>9949302973 |
| 6 | Chirra Nagaraju | Chilpur Mandal | 9912135916 | 1. Bairagoni Ganesh<br>2. Banoth Hussain | 9989847592<br>9000337401 |
| 7 | G. Mahendar Reddy | Raghunathpally Mandal | 9866061200 | 1. Neelam Yuvaraj<br>2. Lingareddy Balamadhu | 8897757987<br>8008088268 |
| 8 | Sadam Vijay Manohar | Lingala Ghanpur | 8179361222 | 1. Narsinga Ramesh<br>2. Baswagani Anil Goud | 9553587354<br>9390762106 |

Yours faithfully,
(Engala Venkat Ram Reddy)

**జనగామ జిల్లా ప్రతినిధి, జె. ఉపేందర్, అక్టోబర్ 19 (ప్రజావాణి):** రాబోయే ఖమ్మం–వరంగల్–నల్గొండ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల శాసనమండలి (ఎమ్మెల్సీ) ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఇచ్చిన సూచనలు, ఆదేశాల మేరకు స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ స్థాయిలో ఎన్నికల నిర్వహణ, సమన్వయ బాధ్యతల కోసం కోఆర్డినేటర్లు, అసిస్టెంట్ కోఆర్డినేటర్లను సోమవారం నియమించారు.లంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకోవడమే లక్ష్యంగా ఈ నియామకాలు చేపట్టినట్లు స్టేషన్ ఘన్‌పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య తెలిపారు.పార్టీ కోసం నిత్యం కృషి చేస్తూ, పట్టభద్రులలో మంచి పట్టు ఉన్న నాయకులను ఈ బాధ్యతలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు.నియమితులైన వారు:నియోజకవర్గ స్థాయి ప్రధాన కోఆర్డినేటర్ గా :సదం మనోహర్అసిస్టెంట్ కోఆర్డినేటర్లుగా :బస్వాగని అనిల్ గౌడ్, నర్సింగ రమేష్ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ, నూతనంగా నియమితులైన కోఆర్డినేటర్లు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# అన్నదానమే గొప్ప దానం: ఎస్ఐ అశోక్

## బాణాపురంలో పాండవసేన యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం





**ముదిగొండ అక్టోబర్ 18 ప్రజావాణి**

ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం గొప్ప సేవ అని ముదిగొండ ఎస్ఐ టి. అశోక్ అన్నారు. ముదిగొండ మండలం బాణాపురం గ్రామంలో పాండవసేన యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్ఐ అశోక్ మాట్లాడుతూ, యువత సేవా భావంతో ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. పేదలకు, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయాలని, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలను కొనసాగించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ అన్నదాన కార్యక్రమంలో గ్రామస్థులు, మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని భోజనం చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, పాండవసేన యూత్ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఏకగ్రీవ సర్పంచ్ కైనా తప్పని అవమానం..

**వెంకటాపూర్(రామప్ప) మండలంలో కుల వివక్ష**

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజావాణి)**



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. ఏకగ్రీవంగా ఎన్నికైన దళిత మహిళా సర్పంచ్ ను నిన్న సాయంత్రం జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో అవమానించారు.బతుకమ్మను ఎత్తుకొని వేడుకల్లో పాల్గొనేందుకు వెళ్లిన సర్పంచ్ ను.. మాదిగ మహిళవు మాతో పాటు ఆడవద్దు" అంటూ అధికార పార్టీకి చెందిన కొందరు బీసీ మహిళలు అవమానించినట్లు ఆరోపణ. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన సర్పంచ్ బతుకమ్మను ఎత్తుకోనే కుప్పకూలిపోయారు.విషయం తెలుసుకున్న జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు ఘటనా స్థలానికి చేరుకొని సర్పంచ్ ను పరామర్శించారు. దోషులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com